తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

మంగళవారం

12, మే, 2026

# ధాన్యంలో తరుగు పేరిట రైతులను దగా చేస్తే చర్యలు తప్పవు



- మిల్లుల వద్ద వరి ధాన్యం లారీలను వేగంగా అన్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలి
- జనగణన ఎన్యుమరేటర్లు మొదటి మూడు రోజులు క్షేత్రస్థాయిలో హద్దులను తనిఖీ చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో మే 11 (జనంసాక్షి):** వరి కొనుగోలు కేంద్రాల నుంచి తరలిన ధాన్యం లారీలు మిల్లుల వద్ద ఎక్కువ సమయం వేచి ఉండకుండా వేగంగా అన్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోళ్లు, మిల్లుల వద్ద అన్లోడింగ్, జన గణన ప్రక్రియ పలు అంశాలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో రబీ సీజన్ సంబంధించిన వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో చొరవ తీసుకొని ఎక్కడ ఆటంకాలు లేకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి తరలిన ధాన్యం కేటాయించిన మిల్లుకు చేరిన తర్వాత అక్కడ తరుగు, లేదా ఇతర కారణాల పేరిట రైతులని దగా చేయడానికి వీలులేదని అటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మిల్లులకు తరలిన ధాన్యం వేగంగా అక్కడ అన్లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లుల వద్ద అన్లోడ్ చేసుకోకుండా అనేక రకాల కారణాలు చూపి లారీలను వేచి ఉండేలా చేస్తే చర్యలు తప్పవన్నారు. తహసిల్దార్లు, ప్రత్యేకంగా పర్యవేక్షణ చేసి వేగంగా అన్లోడ్ చేయించాలన్నారు. రైతులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తిన ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. లారీ లు మిల్లుల వద్ద ఒక రోజుకు మించి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడవద్దని సూచించారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను కూడా అవసరమైనన్ని లారీలను అందుబాటులో ఉంచమని సూచించాలని, ఏ విధమైన సమస్యలు రాకుండా చూడాలని తెలియజేయాలన్నారు. మొత్తంగా, ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యత అని, మిల్లర్లపై అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించి సజావుగా పూర్తయ్యేలా ముందుకు వెళ్లాలని సూచించారు.

**జనగణనలో భాగంగా ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో హద్దులను తనిఖీ చేసుకోవాలి...**

జనగణన 2027 లో భాగంగా మే 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న క్షేత్రస్థాయి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నిర్వహించడానికి వెళ్తున్న ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఐడి కార్డు మరియు జనగణన సామాగ్రి తప్పనిసరిగా అందజేయాలని చార్జ్ ఆఫీసర్లకు కలెక్టర్ సూచించారు. వారి హాజరు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్యుమరేటర్లు మొదటి రెండు మూడు రోజుల్లో తమకు కేటాయించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల యొక్క హద్దుల్ని తనిఖీ చేసుకునేలా వారికి తెలియజేయాలనీ సూచించారు. హెచ్ ఎల్ బీ ల హద్దుల్ని ఈ మూడు రోజుల్లో తనిఖీ చేసుకొని హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ కు సిద్ధం కావాలన్నారు.ఈ సారి డిజిటల్ పద్దతిలో జనగనన చేస్తున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని తెలిపారు. జిల్లాలో ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఎన్యుమరేటర్లు కొంచెం ఉదయం వేళల్లోనే క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చూడాలని, ఎవరూ వాడ దెబ్బ బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించారు. ఓ ఆర్ ఎస్ కిట్ అందుబాటులో ఉంచాలని ఛార్జ్ ఆఫీసర్స్ కు సూచించారు.సమావేశం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, సీపీ ఓ హరికృష్ణ, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వీసీ ద్వారా తహసీల్దార్ లు, పోలీస్ అధికారులు, సెన్సస్ ఛార్జ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, టౌన్ మే 11 (జనంసాక్షి) :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండటం ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకముందే వాటిని పరిశీలించి వెంటనే మూసివేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి రోడ్ల డివైడర్లపై ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, పాత ఫ్లెక్సీలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.సింగూర్ డ్యాం వద్ద బారికేడ్లు, హెచ్చరిక సైన్ బోర్డులు లేవని తన దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాలు నివారించేందుకు వెంటనే బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను 30 రోజులలోపు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 108 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 23, సంగారెడ్డి డివిజన్‌కు 27, ఆందోల్ డివిజన్‌కు 03, నారాయణఖేడ్ డివిజన్‌కు 27, జహీరాబాద్ డివిజన్‌కు 29 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సభ్యత్వాలు నమోదు చేయాలి : కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 11(జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో రెడ్ క్రాస్ సభ్యత్వాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అధికారులను ఆదేశం చారు. సోమవారం ప్రజావాణి హాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవల పట్ల జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గవర్నర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారి నాయకత్వంలో సేవలందిస్తు న్నందున ప్రతి ఒక్కరూ సభ్యత్వం చేరి మరింత సేవలందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు ఎస్పీ ఉపాధ్యక్షులుగా 15 మంది పాలకమం డలి సభ్యులు చైర్మన్ కలిపి జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టి అవసరం ఉన్నవారికి రెడ్ క్రాస్ సంస్థ సేవలంది స్తుందని అన్నారు. జూనియ ర్ రెడ్ క్రాస్ యూత్ రెడ్ క్రాస్ విభాగాలు విద్యాసంస్థలలో పలుసేవ కార్యక్రమాలు నిర్వ హించబడతాయని తెలిపా రు. అందుకే ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని ప్రజాసే వ అందించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

## బండి సంజయ్ కాదు భంగి సంజయ్

- సనాతన ధర్మం అని నీతులు వల్లించే సంజయ్ నీ కొడుకును శిక్షించు
- మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి
- బి.జె.పి పార్టీది,కాంగ్రెస్ పార్టీది చీకటి స్నేహం



**వనపర్తి రూరల్, మే 11, (జనంసాక్షి):**
మైనర్ బాలికపై అత్యాచారం చేసిన బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ...... రాజ్యాంగ పదవిలో ఉంటూ నిత్యం సనాతన ధర్మం రక్షణ భేటీ బచావో భేటీ పడావ్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే బండి సంజయ్ వెంటనే తన కొడుకు బండి సాయి భగీరత్ ను అరెస్టు చేయించి విచారణకు ఆదేశించాలని గట్టు యాదవ్ డిమాండ్ చేశారు. కె.టి.ఆర్ మీద డ్రగ్స్ ఆరోపణలు చేసి నిరూపించలేకపోవడం నీ అసమర్థత అని దుయ్యబట్టారు. సంజయ్ నీలాగా నీ కొడుకు కూడా తంబాకు, డ్రగ్స్ వాడి అసాంఘిక కార్యక్రమాలు చేస్తుంటే చర్యలు తీసుకోవా అని ప్రశ్నించారు. ఫోక్సో కేసు నమోదు చేసి 50 గంటలు గడుస్తున్న నీ చీకటి మిత్రుడు రేవంత్ రెడ్డి సహకారంతో బాధితులను బెదిరిస్తూ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్నావు అని దుయ్యబట్టారు. వెంటనే సాయి భగీరథ్ ను అరెస్టు చేయకపోతే బి.ఆర్.ఎస్ అధ్వర్యములో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో నందిమల్ల అశోక్, కె మాణిక్యం, గంధం పరంజ్యోతి, రఘు వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, బొబ్బిలి ప్రేమ్ కుమార్, నీలస్వామి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నూతన ఇళ్లను ప్రారంభించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్, మే 11 (జనంసాక్షి):** తిమాజీపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వివేక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య, హర్షవర్ధన్, బహుదూర్ శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

**నూతన ఎంపీడీవో ఆఫీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే...**

తిమ్మాజిపేట మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో ఆఫీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వివేక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి, హర్షవర్ధన్, లక్ష్మి నారాయణ, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలి : కలెక్టర్ ప్రియాంక




**నారాయణపేట జిల్లా బ్యూరో మే 11(జనంసాక్షి):** జిల్లాలో మహిళా సంఘాల మాదిరిగా కిశోర (15 నుంచి 18 సంవత్సరాల లోపు) బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆదేశించారు.జిల్లాలోని ప్రతీ గ్రామంలో ఎంత మంది కిశోర బాలికలు ఉన్నారు?. వారిలో ఎంత మంది సంఘాల్లో ఉన్నారు? ఇంకా ఎంత మంది సంఘాలలో చేరలేదు అనే పూర్తి సమాచారం తెలుసుకోవాల న్నారు. స్నేహ సమ్మర్ క్యాంప్ క్యాలెండర్ ను విడుదల చేశామని, ఆ క్యాలెండర్ ప్రకారం కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఎంపీడీవోలతో సమ న్వయం చేసుకుని ఎక్కువ కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయించాలని జెడ్పీ సీఈవో శ్రీనివాస్ రావు కు సూచించారు.స్నేహ సమ్మర్ క్యాంప్ చాలా ముఖ్యమైనదని ఆమె తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు జరిగే మండలా లలో అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేయాలని, తాను ఆ కార్యక్రమాలకు హాజరవుతానని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో విద్యాశాఖ, వ్యవసాయ శాఖలను పర్యవేక్షణ చేశానని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పనితీరు ఏ మాత్రం బాగాలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సెర్ఫ్ యాక్టివిటీస్ కూడా సంతృప్తికరంగా లేవని అసహనం వ్యక్తం చేశారు.అన్నింట్లో చివరి స్థానంలో ఉందన్నారు. కొత్త డీఆర్డీవో వచ్చాక స్వయంగా తానే సమీక్ష చేస్తానని ఆమె స్పష్టం చేశారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోనూ మరిన్ని కొత్త కొత్త కార్య క్రమాలు, వ్యాపారాలకు శ్రీకారం చుట్టాలన్నారు.ఈ కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్, డిపివో సుధాకర్ రెడ్డి, డీపీ ఎం, ఏపీఎంలు, సీ సీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కుర్తిరావుల చెరువులో అవగాహన



**మల్దకల్ మే 11 (జనంసాక్షి):** మండలం పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామంలో రైతు వేదికలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. స్రవంతి మాట్లాడుతూ రైతులు యూరియా రసాయన పురుగుమందుల వినియో గాన్ని తగ్గించాలని సూచించారు.పంట మార్పిడి పద్ధతులు పాటించడం ద్వారా నేల సారవంతంగాపెరుగుతుందని తెలిపారు.మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న వరి విత్తన రకాలను సాగు చేయాలని సూచించారు.టీచింగ్ అసోసియేట్ సంతోషి లావణ్య సేంద్రియ వ్యవసాయం,జీవఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. జీవామృతం,వ ర్మీ కంపోస్ట్, బయోఫర్టిలైజర్ల వినియోగం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.డి.ఖాజా బాషా,గ్రామ సర్పంచ్ కె.భగవంత్, రైతులు పాల్గొన్నారు.

## నూతనంగా ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశం



**మహమ్మదాబాద్/గండీడ్, మే11 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇంద్రమ్మ ఇల్లు పేదవారికి ఎంతో అండగా ఉంటుందని.గాధిర్యాల్ బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు బి.కృష్ణయ్య అన్నారు. గుండిమల్ మండ లంలోని, అమీలికుంట్ల గ్రామంలో సోమవారం నాడు,ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా,వారు మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా పేదవారిని గుర్తించి ఇలాంటి వారికి అండ గా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు.పేద ప్రజలకు మరెన్నో ఉచిత పథకాలను లబ్ధిపొందేలా ప్రభుత్వం ముందు ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, బుగ్గయ్య, మౌనిక పాల్గొన్నారు.

## భగీరథను అరెస్టు చేయండి : గద్వాల మున్సిపల్ బీఆర్ఎస్ మహిళా కౌన్సిలర్స్ డిమాండ్..



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 11(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో మైనర్ బాలికను కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు లోబరుచుకుని శారీరక వాంఛలు తీర్చుకుని చిత్రహింసలకు గురిచేసిన ఆ బాలిక తల్లిదండ్రులతో పోలీస్ స్టేషన్ మెట్లెక్కి మూడు రోజులు కావస్తున్న ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు బండి భగీరథ పైన తీసుకోకపోవడంలో పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం బిజెపి తో కుమ్మక్కై బండి భగీరథను ఆ కేసు నుంచి తప్పించి కేసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మహిళల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బండి భగీరథ పై ఫోక్సుకేసు నమోదు చేసి అరెస్టు చేయాలని గద్వాల మున్సిపల్ బి ఆర్ ఎస్ మహిళ కౌన్సిలర్స్ పాత్రికేయుల సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి కొడుకు బాలికపై అత్యాచారం అది కూడా నమ్మించి కొన్ని నెలలుగా తన పైశాచిక ఆనందాన్ని పొందిన బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను అరెస్టు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ అంతర్యం ఏమిటని ప్రభుత్వాలు మహిళలకు ఎలాంటి భద్రత కల్పిస్తున్నారు ఇట్లే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి దుర్మార్గమని ఇలాంటి విషయాలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాల్సింది పోయి నేటికీ ఏలాంటి చర్యలు తీసుకుపోకపోవడంలో కాంగ్రెస్,బిజెపి కపటనాటకాల ఆడుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం బండి సంజయ్ ని తక్షణమే భర్త రఫ్ చేయాలి అని అధికారంలో ఉంటే ఒక న్యాయం అధికారంలో లేకపోతే మరో న్యాయం చేస్తే ప్రజలు సహించరని కఠిన చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కుమ్మరి సునీత, లత, నియోజకవర్గ బాధ్యుడు హనుమంతు నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవ్, కౌన్సిలర్లు కిరణ్ నరసింహులు మోహన్ యాదవ్, రాము పాల్గొన్నారు.

## మొగ్ధంపూర్ - జక్లేర్ బస్ పునః ప్రారంభించాలి

**మక్తల్, మే 11 (జనంసాక్షి):** నారాయణపేట డిపో నుండి మొగ్ధంపూర్ – జక్లేర్ బస్ పునః ప్రారంభించాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా ఒక ప్రకటనలో కోరారు. టిజియస్ ఆర్ టి సి అధికారులు స్పందించి వెంటనే ప్రయాణికులకు, వేసవిలో వివిధ పోటీ పరీక్షలకు జిల్లా కేంద్రంలోని నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు ఇబ్బంది కల్గకుండా తక్షణమే బస్ ప్రారంభించాలని కోరారు. బిజ్వార్, మొగ్దంపూర్, పులిమామిడి, జక్లేర్ నుండి వచ్చే ప్రయాణికులకు కూడా చాలా ఇబ్బంది అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద జట్రం – నర్వ బస్ ఉదయం 6 గంటలకు రావడం వలన పోటీ పరీక్షలు, ప్రత్యేక తరగతులు, కంప్యూటర్, టైప్‌కు వచ్చే విద్యార్థులకు చాలా ఇబ్బంది అవుతుందని తెలిపారు. నారాయణపేట డిపో ఆర్‌టిసి అధికారులు మొగ్దంపూర్– జక్లేర్ బస్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వేసిన బస్ కాదు కావున ప్రయాణికులకు ఇబ్బంది కల్గకుండా వెంటనే ఈ బస్ ప్రారంభించాలని కోరారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బస్సులు రద్దు చేసి పాఠశాలు పునః ప్రారంభం అయిన తర్వాత ప్రారంభిస్తే ఇలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన ఈ బస్సు రద్దుచేయడం వలన ప్రయాణికులకు ఇబ్బంది పడు తున్నారని తెలిపారు.

## బక్రీద్‌ను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

**- ఎస్ఐ నవీద్**



**కృష్ణ, మే 11 (జనంసాక్షి):** బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి అని కృష్ణ ఎస్సై నవీద్ అన్నారు.సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు రానున్న బక్రీద్ పండుగను శాంతి యుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కృష్ణ పోలీస్ స్టేషన్‌లో హిందూ, ముస్లిం మత పెద్దలతో ఎస్సై నవీద్ పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్ ఎమ్ నవీద్ మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.అలాగే, చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోరాదని, అనుమానితులతో గొడవలకు దిగకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కృష్ణ బోర్డర్‌లో రెండు చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేయడం జరిగింది అని కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్, చేగుంట చెక్ పోస్ట్ ల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా పరస్పర సహకారం, సోదర భావంతో వ్యవహరించి శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో హిందూ, ముస్లిం మత పెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో వార్డులో పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

**- వయోవృద్ధుల ఆశ్రమం, బాలసదనం సందర్శన**





**నారాయణపేట జిల్లా బ్యూరో మే 11(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక సోమవారం ఉదయం నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో గల ఒకటో వార్డులో విస్తృతంగా పర్యటించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యాచరణలో భాగంగా ఒకటో వార్డులో కొనసా గుతున్న పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ వైఎస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలనలో భాగంగా వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తాగు నీరు, మురుగు కాల్వల పరిశుభ్రతపై ఎలా ఉందో వార్డు వాసులతో వాకబు చేశారు. ఇళ్లలో పోగు అయ్యే చెత్త ను చెత్తను మున్సిపాలిటీ చెత్త సేకరణ ఆటోలలోనే వెయ్యాలని,ఆరుబయట పరిసరాలలో వేయవద్దని వార్డు ప్రజలకు కలెక్టర్ సూచించారు. వార్డులలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని, పారిశుధ్య సేవలను మరింత మెరుగుపరచాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అంతకు ముందు కలెక్టర్ ఒకటో వార్డు బారం బావి సమీపంలో గల వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధుల యోగ క్షేమాల గురించి అడిగి, వారిని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఆశ్రమంలో ఎంతమంది వృద్ధులు ఉన్నారని, వారికి కల్పిస్తున్న వసతి సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో అవసరైన సదుపాయాలను నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం పక్కనే ఉన్న బాలసదన్ కూడా కలెక్టర్ సందర్శించారు. అక్కడున్న విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల వివరాలను తెలుసుకున్న ఆమె ఎవరెవరు ఏ,ఏతరగతులు చదువుతున్నారనీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సదనంలోని గదులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, భోజన సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ ఎన్.శంకర్, వార్డు కౌన్సిలర్ సుతారి సత్య రఘుపాల్ రెడ్డి, ఇంజినీర్ మహేష్, పర్యావరణ ఇంజనీర్ భరత్, మున్సిపాలిటీ జవాన్లు, వాటర్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలి

**- ఎస్ ఎస్ సి మండల టాపర్ నౌషిన్ కు సన్మానం**



**ఉర్కొండ మే 11, (జనంసాక్షి) ;** విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి అన్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బహుజన క్లాస్ టీచర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్‌సి ఫలితాలలో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ఘన సన్మానం చేయడం జరిగింది. మండలంలోని ఉరుకొండ పేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నౌషిన్ పది ఫలితాలలో మండల స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నారు. ఈ సందర్భంగా నౌషిన్‌ను ఎంపీ మండలం చేతులకు మీదుగా శాలువా మేమంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మండల విద్యాధికారి అబ్దుల్ రహీం, బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**- మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్**



**బిజినేపల్లి, మే 11 (జనంసాక్షి):** రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్పార్టీఆధ్వర్యంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం అనిచెప్పుకుంటున్నారే తప్ప కానీ ప్రజల,రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.420 అబద్దపు హామీలనీచిగద్దెనెక్కి రాష్ట్ర ప్రజలను,రాష్ట్ర రైతులనునిన్న ముంచుతున్నారని అన్నారు.ప్రభుత్వం రైతులకు గన్ని బ్యాగులు పంపిణీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూకాంగ్రెస్ పార్టీ ఏజెంట్లకు గన్ని బ్యాగులుఇస్తున్నారని మండిపడ్డారు.ధాన్యం అమ్మడానికి లైన్ పాటించడం ఏంటని ప్రశ్నించారు. ధాన్యం అమ్మిన తర్వాత కూడా డబ్బుల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడ్డదని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో పంట వేసే ముందు రైతులకు రైతుబంధు ఇచ్చి ఆదుకుంటే ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పంట మొదలుపెట్టినప్పటి నుండిఎరువుల పేరిట,విత్తనాల పేరిట,ధాన్యం కొనుగోలు పేరిట,బోనాసుల పేరిటఅన్ని రకాలుగా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆయన అన్నారురాబోయే రోజులలో ప్రజలు,రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారుమొక్కజొన్న ధాన్యాలను గాని,వరి ధాన్యాలను గానిప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో బిఆర్ఎస్పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అశోక్, వంశీ, చంద్రశేఖర్, అల్లోజీ, కృష్ణయ్య, పర్వతాలు, శ్రీనివాసులు, గఫూర్, ఆరిఫ్, రాజు గౌడ్, రిజ్వాన్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్మికులపై తేనెటీగలు దాడి

**హత్నూర, మే 11 (జనంసాక్షి):** పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులపై తేనెటీగలు దాడి చేసి గాయపరిచిన సంఘటన మండల కేంద్రమైన హత్నూర గ్రామంలో చోటుచేసుకుంది. అదే గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సోమవారం మంచినీటి వాటర్ ట్యాంక్ పైప్‌లైన్‌కు లీకేజీ మరమ్మతు చేస్తున్న క్రమంలో తేనెటీగలు ఒక్కసారిగా పారిశుద్ధ్య కార్మికులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కార్మికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



## ఆశావర్కర్లను అందరించండి



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 11(జనంసాక్షి):** అపరిశ్రతంగా ఉన్న ఆశ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ ఏప్రిల్ నెల పారితోషికం వెంటనే చెల్లించాలని, 18,000 ఫిక్సిడ్ వేతనం చెల్లించాలంటూ నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తమకు పారితోషికం రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని,ఎండాకాలంలో పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు రకరకాల అవసరాలు వుంటాయని, ఇ.ఎం.ఐ.లు కట్టలేక ఆశాలు అల్లాడుతున్నామని, ఆశాల ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే ఏప్రిల్ నెల పారితోషికం చెల్లించాలని, ప్రతి నెల 1వ తేదీన పారితోషికాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని,తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28వేల మంది ఆశావర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజల ఆరోగ్య సేవలందిస్తున్నారని, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నా ఆశలు,నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, అనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా, 50 లక్షల ఇన్సూరెన్స్,50 మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా, ఇంకా అమలు చేయటం లేదని,పి.ఆ ఎరియర్స్, లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నా సమస్యలు పరిశీలించి, పరిష్కరించాలని కోరారు.

## తరుగు దోపిడీని అరికట్టి వరికొనుగోలును వేగవంతం చేయాలి : సిపిఎం డిమాండ్



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 11 (జనంసాక్షి):** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి, వరి కొనుగోలును వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం పాత హౌసింగ్ బోర్డులోని వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. కొనుగోలు కేంద్రాలలో మూడు కేజీలు తరుగు తీస్తున్నారని కొనుగోలను వేగవంతం చేయకపోవడం వల్ల, ప్రకృతి వైపరీత్యాలకు తమ ధాన్యం ఎక్కడ పాడవుతుందోనని ధాన్యం కేంద్రాల వద్ద రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేవని చెబుతున్న,కొనుగోలు కేంద్రాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గన్ని బ్యాగులు లేక రైతులే బ్యాగులు కొనుక్కుంటున్నారని తెలిపారు. కాంటా వేసిన తర్వాత రైతుకు సంబంధం లేకున్నా లారీలకు ఎత్తేదాకా కేంద్రం నిర్వాహకులు రైతులను కాపలాగా ఉండమంటున్నారని,మంచినీరు, టెంట్లు తదితర కనీస సౌకర్యాలు సెంటర్ల దగ్గర ఏర్పాటు చేయలేదని, శనగోనపల్లి, గుంటుపల్లి కేంద్రాలలో లావు రకం వడ్లను మూడు కిలోల తరుగు ఇస్తేనే కొంటామని లేదంటే తీసుకోమంటు కొంతమంది మిల్లర్లు బెదిరిస్తున్నప్పటికీ, మిల్లర్లపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.వరి ధాన్యాన్ని తరలించడంలో లారీల కొరత తీవ్రంగా ఉందని, తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతు పంటను కొనుగోలు చేయడంలో కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో నగదు వేయడంలో ప్రభుత్వం అనసరిస్తున్న తీరు బాధ్యత రహితంగా ఉందని విమర్శించారు.తక్షణమే మొక్కజొన్న మరియు వరి కొనుగోలును వేగవంతం చేయాలని, తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి, కాంటా పట్టిన వెంటనే రైతులను పంపించాలని,కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జీకే ఈదన్న ఉప్పేర్ నరసింహ, నాయకులు తిరుపతన్న, రంగన్న, సూర్య, విష్ణు, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎస్సీ కార్పొరేషన్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

**ఇటిక్యాల,మే 11 (జనంసాక్షి):** ఎస్సీ కార్పొరేషన్ రుణాలపై ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 13న బుధవారం ఉదయం 10 గంటలకు ఇటిక్యాల ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహ్మద్ అజార్ మోహినుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలో హాజరయ్యే అభ్యర్థులు ఆన్లైన్ పత్రంతో పాటు ఆధార్ బ్యాంకు ఖాతా కుల ఆదాయ డ్రైవింగ్ లైసెన్స్ విద్యార్హత ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన తెలిపారు. మండలంలోని పెద్దదిన్నే, గోపలదిన్నె గ్రామాలు తప్ప మిగతా 12 గ్రామ పంచాయతీలోని అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## 80 మందికి కంటి వైద్య పరీక్షలు



**అచ్చంపేట రూరల్ మే 11 (జనంసాక్షి):** అచ్చంపేటలోని ఏరియా ఆసుపత్రిలో నాగర్ కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ మహబూబ్‌నగర వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అచ్చంపేట ఏరియా ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్. విజయపాల్ 80మంది కంటి రోగులను పరీక్షించి 42 మందిని కంటి శుక్లాల ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి వారిని ప్రత్యేక అంబులెన్స్‌లో కందూరు రామ్‌రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి కంటి శుక్లముల ఆపరేషన్ నిమిత్తమై తీసుకొని వెళ్ళినారు. ఈ శిబిరంలో అచ్చంపేట ఏరియా ఆసుపత్రి విశ్రాంత ఆప్తాలమిక్ అధికారి సిహెచ్ గణేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణ మండలంలో జనగణకుల నియామకం



**కృష్ణ, మే 11 (జనంసాక్షి):** కృష్ణ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో జన గణనకు తహశీల్దారు 7 మంది సూపర్‌వైజర్లను, 42 మంది ఎన్యూమ రేటర్లను నియమించారు. వీరికీ రెండు విడతలలో శిక్షణ కార్యక్రమం తహసీల్దార్ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం కృష్ణ ఉన్నత పాఠశాల లో మాస్టర్ ట్రైనర్స్ దండు శేఖర్, శివ శంకర్ నిర్వ హించారు. వీరు నేటి నుండి ఇంటింటికి తిరిగి డిజిటల్ విధానంలో వివరాలు సేకరిస్తారు.?

## వెంకటాపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**- మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి**



**కొల్చారం, మే 11,(జనంసాక్షి):** రైతు ముంగిట్లో శాస్త్రవేతలు ప్రోగ్రామ్ కొల్చారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగిందనీ కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. శాస్త్రవేతలు పలు అంశాలను గురించి చర్చించారు ప్రకృతి వ్యవసాయం, వరి కోయలను కాల్చడం వలన జరిగే నష్టం,వరి పంటలో వచ్చే చీడ పీడ గురించి, మార్కెట్ ప్రేఫరెడ్ గురించి, సమతుల్య ఎరువుల వినియాగం, మట్టి నమూనా సేకరణ గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ సైంటిస్ట్ డాక్టర్. పి. సతీష్ మరియు డాక్టర్. సిహెచ్. రమ్యశ్రీ,సర్పంచ్ ఉపసర్పంచు, రైతులు, మండల, వ్యవసాయ విస్తరణ అధికారి పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో నైపుణ్యం కోసమే వేసవి వినోదం : కలెక్టర్ ప్రియాంక

**- దామరగిద్దలో 'వేసవి వినోదం' అట్టహాసంగా ప్రారంభం**



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 11(జనంసాక్షి):** అన్ని రంగాల్లో నైపుణ్యం కలిగించడం కోసమే విద్యా విజ్ఞానం వేసవి వినోదం కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ సి ఎచ్ ప్రియాంక అన్నారు. సోమవారం దామరిగిద్దలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు నైపుణ్యాల సాధనే లక్ష్యం అని విద్యా ర్థులసర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు.ప్రతి విద్యార్థి ఈ సెలవుల్లో కనీసం 10 పుస్తకాలు చదవాలనీ అన్నారు.కేవలం మార్కులే కాకుండా, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీ యడమే ఈ క్యాంప్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.గణి తం, సైన్స్ వంటి సబ్జెక్టులతో పాటు కంప్యూటర్ కోడింగ్, లీడర్‌షిప్ స్కిల్స్‌లో శిక్షణ ఇస్తారనీ తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటలకు యోగా, ధ్యానం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతారన్నారు. సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా, ఈ వేసవిలో మన చరిత్ర, కథలకు సంబంధించిన కనీసం 10 పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆడపిల్లలకు చదువు ద్వారానే ఆర్థిక స్వతంత్రం, సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 17 కేంద్రాలను ఏర్పాటుచేసి పకడ్బందీ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 17 కేంద్రాలను విజయవంతంగా ప్రారంభించుకున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వసతులు కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిరాల కోసం ప్రభుత్వం సుమారు రూ. 10.75 లక్షలబడ్జెట్‌ను కేటాయించిందని తెలిపారు, విద్యార్థు లకు భోజనం, ఆటపాటలు ,విద్యా సామాగ్రిని అంద జేస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని కలెక్టర్ సూచించారు. గత ఏడాది సమ్మర్ క్యాంప్‌ల ద్వారా పాఠశాలల్లో డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా తగ్గిందని, ఈ ఏడాది కూడా అదే ఫలితా లను సాధించాలని పిలుపు నిచ్చారు.ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఏఎంఒ విద్యాసాగర్, సీఎంఒ రాజేంద్ర కుమార్, ఏఎస్ఓ నాగార్జున రెడ్డి, ఎంఈఓ కృష్ణారెడ్డి, వివిధ గ్రామ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా మొక్కజొన్న కుప్ప - బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

**- మృతుడి తండ్రి దానయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు**





**రేవల్లి, మే 11 (జనంసాక్షి):** నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా రోడ్డుపై అడ్డంగా మొక్కజొన్న కుప్పగా పోయడంతో యువకుడి ప్రాణాలు బలైన ఘటన ఏదుల మండల కేంద్రంలోని అనంతపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం అనంతపురం గ్రామానికి చెందిన వీరపాగ కృష్ణ (26), తండ్రి దానయ్య తన ద్విచక్ర వాహనంపై రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో స్నేహితుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆదివారం రాత్రి సమయంలో ఏదుల రిజర్వాయర్ బ్రిడ్జి పైన అనంతపురం గ్రామానికి చెందిన చిన్న నరసింహ అనే వ్యక్తి నిర్లక్ష్యంగా రోడ్డుకు సగానికి పైగా మొక్కజొన్న కుప్ప పోసి దానిపై నల్లటి తార్పాలిన్ కవరు కప్పి గాలికి ఎగిరిపోకుండా దానిపై బలమైన రాళ్లు పెట్టి ఎలాంటి ప్రమాద హెచ్చరికలు పెట్టకపోవడంతో రాత్రి సమయంలో మొక్కజొన్న కుప్ప చీకట్లో కనిపించకపోవడంతో బైకు దాని పైకి వెళ్లి అదుపుతప్పి కింద పడడంతో తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమై కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం ఉదయం గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందజేయగా కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని, స్థానిక ఎస్సై జగన్మోహన్ కు మృతుడి తండ్రి దానయ్య ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి కారణమైన చిన్న నరసింహ పై కేసు నమోదు చేసినట్లు గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## విద్యార్థులు ఆడుతూ పాడుతూ కొత్త విషయాలు నేర్చుకోవాలి



**కృష్ణ, మే 11 (జనంసాక్షి):** విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేసుకోకుండా, ఉల్లాసంగా గడుపుతూనే జ్ఞానాన్ని సముపార్జించాలని మండల విద్యాధికారి నిజాముద్దీన్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కున్సీ పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.? ఈ సందర్భంగా ఎంఈఓ నిజమోద్దిన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సెలవుల్లో ప్రతిరోజూ కనీసం రెండు గంటల పాటు చదవడం, రాయడం వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యంగా గణితంలోని ప్రాథమిక భావనలపై పట్టు సాధించాలని సూచించారు. వివిధ రకాల కళలు సృజనాత్మక అంశాలలో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఒత్తిడి లేని వాతావరణంలో ఆడుతూ పాడుతూ నేర్చు కునేలా ఈ శిబిరాన్ని రూపొందించామని,విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, పాల్గొని, క్యాంప్ నిర్వహణ తీరును వివరించారు. అలాగే ఉపాధ్యాయ బృందం నరేందర్, రాఘవేంద్ర, నరసింహ, శివరాజ్, శ్రీనివాస, అనిల్‌కుమార్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పోక్సో చట్టం కీలక పాత్ర



**గద్వాల మే 11 (జనంసాక్షి):** న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాగృతి పథకం 2025 కింద సురక్షిత్ బచ్చన్ సురక్షిత్ భవిష్య అవగాహన కార్యక్రమం గద్వాల మండలం వీరాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలో పోక్సో చట్టం (POCSO Act)పై గ్రామ ప్రజలకు తల్లిదండ్రులకు యువతకు చిన్నారుల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్ బి. శ్రీనివాసులు డి. లక్ష్మణ స్వామి మాట్లాడుతూ చిన్నారులపై జరిగే లైంగిక దాడులు వేధింపులు మరియు బాలల హక్కుల ఉల్లంఘనలను అరికట్టేందుకు పోక్సో చట్టం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు పిల్లలపై ఎలాంటి అనుమానాస్పద ప్రవర్తన కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించడం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం యొక్క సమిష్టి బాధ్యత అని సూచించారు చిన్నారులకు మంచి స్పర్శ – చెడు స్పర్శ (Good Touch - Bad Touch) గురించి తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని పిల్లలు భయపడకుండా తమ సమస్యలను కుటుంబ సభ్యులతో పంచుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. పోక్సో చట్టం కింద నేరస్తులకు కఠినమైన శిక్షలు విధించబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ.రోజారాణి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోక్సో చట్టం బాలల హక్కులు మరియు చట్టపరమైన రక్షణపై అవగాహన పొందారు. కార్యక్రమం ద్వారా చిన్నారుల రక్షణ విద్య భద్రమైన భవిష్యత్తు నిర్మాణం కోసం సమాజం అప్రమత్తంగా ఉండాలనే సందేశం అందించడం జరిగింది.

## భూముల కొలతలకు సర్వేయర్ను నియమించాలి

**- ప్రైవేట్ సర్వేర్ జావేద్ ఆగడాలను అరికట్టాలి**
**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్**



**బిజినేపల్లి, మే 11 (జనంసాక్షి):** మండలానికి నూతనంగా సర్వేయర్‌ను నియమించాలని ప్రైవేట్ సర్వే ఆగడాలని అరికట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ విజ్ఞప్తి చేశారు సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణి లో ఏవో చంద్రశేఖర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధి పెద్దదని అక్కడ జావిద్ అనే ఒక ప్రైవేట్ సర్వాయర్ పూర్తిగా రైతులను మోసం చేస్తున్నాడని సర్వే కొరకు చాలని కడితే మండల రెవెన్యూ అధికారులు అతనిక అప్పజెప్పడంతో పూర్తిగా రైతులను దోచుకు తింటున్నాడని అన్నారు. ఆయన చెప్పిందే ఫైనల్‌గా జిల్లా సర్వేరు మండల రెవెన్యూ అధికారులు పరిగణించడం దుర్మార్గమని అన్నారు. తెలిసితెలియని సర్వేతో ప్రభుత్వ అధికారి కాకపోవడంతో తనకు ఇష్టం వచ్చినట్లు సర్వే చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయి అనేక తగాదాలకు దారితీస్తున్నదని అన్నారు ఆయనపై చర్యలు తీసుకుని తొల గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బాలరెడ్డి మాలిక్ స్వామి పాల్గొన్నారు.

## పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**- మక్తల్ సీఐ రామ్‌లాల్**




**మక్తల్, మే 11 (జనంసాక్షి):** రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా మక్తల్ పోలీసు స్టేషన్ పరిధిలోని హిందూ, ముస్లిం మత పెద్దలతో మక్తల్ సీఐ రామ్‌లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి లు పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ, పరస్పర సామరస్యం, అక్రమ కార్యకలాపాల నియంత్రణపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పండుగలను ప్రతిఒక్కరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ఎవరూ ప్రవర్తించరాదని, పరస్పర గౌరవ భావంతో వ్యవహరించాలని కోరారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని చెప్పారు. అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల సందర్భంగా నిర్వహించే ఊరేగింపులు, ప్రార్థనలు, ఇతర కార్యక్రమాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి పండుగలను విజయవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, హిందూ, ముస్లిం మత పెద్దలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**- ఆగారం ప్రకాష్**

ఖిల్లా ఘనపూర్,11, మే, (జనంసాక్షి): ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని అప్పరెడ్డి పల్లి గ్రామనకి చెందిన జావాది శేఖర్ వారి తమ్ముడు జావాది రమేష్ ల నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ మహోత్సవలు సోమవారం వైభవంగా జరిగింది. ఇట్టి గృహ ప్రవేశ మహోత్సవంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆగారం ప్రకాష్ వార్డు సభ్యులు లింగ స్వామి తదితర నాయకులు వారి ఇరువురి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జావాది శేఖర్, వారి తమ్ముడు జావాది రమేష్ గార్ల కుటుంబ సభ్యులకు నాయకులు ఆగారం ప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు చిట్యాల లింగ స్వామి , గోవిందు,యాదగిరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలు

**- 80 జంటలతో ఆంజనేయస్వామి ఆలయంలో యజ్ఞంలు**
**- ముఖ్య అతిథిగా పరిగిమాజీ ఎమ్మెల్యే..**

**మహమ్మదాబాద్, మే11 (జనంసాక్షి):** శ్రీఆంజనేయస్వామి జాతర ఉత్సవాల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. మండలంలోని,గాధిర్యాల్ గ్రామంలో శ్రీఆంజనేయ స్వామిజాతర ఉత్సవాలుకు ముఖ్యఅతిథులుగా,పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పులమహేష్ రెడ్డి హాజరయ్యారు.స్వామివారికి నిర్వహించిన,ప్రత్యేకపూజలలో పాల్గొని.స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ టి.మాణిక్యమ్మ, మాజీ సర్పంచ్ పి వెంకట్రాంరెడ్డి,ఉప సర్పంచ్,ఈహన్మంత్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం మాజీ ఎమ్మెల్యేకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా,ఆయన మాట్లాడుతూ..గ్రామంలో జరుగుతున్న శ్రీఆంజనేయ స్వామి వేడుకలను.గ్రామ ప్రజలంతా కులమతాలతో సంబంధం లేకుండా కలిసిమెలిసి ఈ పండగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. సోమవారం నాడు నిర్వహించిన ఆంజనేయస్వామి యజ్ఞంలో గ్రామ సర్పంచ్ టి.మణికమ్మ దంపతులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. రెండవ రోజు సుమారు 80 జంటలతో యజ్ఞలను నిర్వహించమని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.



**ఫ్రెండ్స్ యూత్ ఆద్వర్యంలో 4వ సారి అన్నదానం...**

గాధిర్యాల్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి పండగవేడుకల సందర్భంగా ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ప్రతిఏటా గ్రామంలో జరుగుతున్న ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలకు మా యూత్ తరపున భక్తులకు నాలుగోవ సారీ అన్నదనం చేశామని డికృష్ణయ్య, కే.శ్రీనివాసులు, హేచ్ తిరుపతయ్య,యూత్ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరెడ్డి,కోట్ల రాములు,హస్నాబాద్ వెంకటరామిరెడ్డి, గ్రామ పెద్దలు నాయకులు వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

**- సర్పంచ్ వైవి జయశ్రీ**



**అయిజ మే 11(జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని యాపదిన్నె సర్పంచ్ వైవి జయశ్రీ యుగంధర్ రెడ్డి అన్నారు. విద్యావారోత్సవాలలో భాగంగా అయిజ మండల పరిధి లోని యాపదిన్నె గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో నూతనంగా నిర్మించనున్న టాయిలెట్ గదికి గ్రామ సర్పంచ్ వైవీ జయశ్రీ యుగంధర్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యా వారోత్సవాలలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ జిపిఓ రామకృష్ణ యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తమిళనాడు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారంతో చేర్యాలలో సంబరాలు

**చేర్యాల, మే 11(జనంసాక్షి):** తమిళనాడు రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని ఒక దళిత మాదిగ బిడ్డ జోసెఫ్ విజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. యావత్ భారత దేశంలో ఉన్న దళితులందరికీ గర్వకారణమని దళిత రత్న అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్ అన్నారు. నటుడిగా ఆయన సినీ ప్రస్థానంలో ఎంతోమంది అభిమానుల గుండెల్లో చోటు సంపాదించుకొని, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని ఒక నటుడిగా సొంత పార్టీని స్థాపించి కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే అధికారాన్ని చేజిక్కించుకున్న జోసెఫ్ విజయ్ కి దేశ విదేశాల నుండి ప్రశంసలు అందుకున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల జిల్లా అధ్యక్షులు బుట్టి బిక్షపతి, దళిత సంఘాల నాయకులు కొండపురం మధు, పెద్దింటి హరీష్ బాబు, ఎర్రమైసగల్ల గణేష్, బుట్టి శ్రీనివాస్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాలు అభివృద్ధి కార్యక్రమాలు



**ఇటిక్యాల, మే 11 (జనంసాక్షి):** విద్యా వారోత్సవాలలో భాగంగా సోమవారం ఇటిక్యాల మండలంలోని ఉదండాపురం, గోపలదిన్నె, శనగపల్లి గ్రామాల పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. విద్యార్థులకు కనీసం అవసరాలైన మరుగుదొడ్లు, తాగునీటి ఏర్పాటుకై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకుగాను ఆయా పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంప్లెక్స్ హెచ్ఎం పాగుంటన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్, ఆదర్శ పాఠశాల చైర్మన్ మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చాలించిన తనువులకు స్థలం కేటాయించండి..



**జోగులాంబ గద్వాల జిల్లా మే 11 (జనంసాక్షి):** స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌కి గ్రామస్తులతో వినతిపత్రాన్ని గట్టు మండలం చాగదోన గ్రామపంచాయతీ మజరా గ్రామమైనటువంటి కొత్తపల్లి గ్రామ స్మశాన వాటికకు స్థలం లేక రోడ్డు పక్కన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానిని దృష్టిలో ఉంచుకొని ఈరోజు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మరియు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గద్వాల కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి సర్పంచ్ జె. వీరేష్ స్వామి గ్రామస్తులతో స్మశాన ఏర్పాటు చేసుకొనుటకు స్థలాన్ని కేటాయించాలని వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. గ్రామంలో స్మశానవాటిక లేకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ సర్పంచ్ వీరేష్ స్వామి, వార్డ్ మల్లేష్ గ్రామస్తులు, రంగన్న, బొడ్డే మల్లేష్, కేశన్న, ఉరుకుందు, నర్సింలు గొల్ల మల్లేష్ తదితరులు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## సారూ నేను
## అవిటి వాడిని పెన్షన్ మంజూరు చెయ్యండి!



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 11 (జనంసాక్షి):** గట్టు మండలం చాగదోన గ్రామానికి చెందిన తిరు మలేష్ పుట్టుక దివ్యాంగుడుగా పుట్టాడు. తండ్రి లేని తిరుమలేష్ ను తల్లి అన్నియూ ఆర్థిక పరిస్థితులను నెట్టుకుంటూ జీవనం గడుపుతూ ఉన్నది. ప్రభుత్వం 2017లో తిరు మలేష్‌కు సదరం సర్టిఫికెట్స్ దివ్యాంగు డుగా గుర్తించి ఇచ్చింది. అది కేవలం మూడు సంవత్సరాలు ఉపయోగ పడింది పెన్షన్ వచ్చింది. సదరం సర్టిఫికెట్ మరల రెన్యువల్ చేయడంతో ఆ సందర్భంలో సదరం సర్టిఫికెట్ క్యాన్సిల్ చేశారు ఎందుకు చేశారు అర్థంకాక అధికారుల చుట్టూ పలుమార్లు పెరిగిన ప్రయోజనం లేక పోయింది. అధికారులకు పలుమార్లు విన్నపాలు చేసిన అధికారులే విస్తూ పోవడమే తప్ప ఏం చేయలేని స్థితి, నేడు గట్టు మండలం మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్లి వాస్తవాన్ని వివరించి తిరు మలేష్‌కు సదరం సర్టిఫికెట్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని నిజమైన దివ్యాంగులకు గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వడంలో అధికారుల తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## వెంకటాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి



**శ్రీరంగాపూర్ మే 11 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని వెంకటాపురం గ్రామంలోనీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డ మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ రెడ్డిచర్ల శ్రీహరి రాజు మరియుసూరగాని భారతి & యల్లగాడ్ వెంకటాపురం గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు, శ్రీరంగాపూర్ గ్రామ అధ్యక్షుడు కుమారి గోవిందు, రామచంద్రయ్య యాదవ్, విష్ణ ముదిరాజ్,వార్డ్ సభ్యులు ఎండి నవీద్, మరియు శేఖర్, రామరాజు, రాజవర్ధన్, ట్రైలర్ అంజి, కాళ మూర్తి,అబ్దుల్ సమీర్, యాదగిరి, నాగేశ్వర్, మాజీ వార్డు మెంబర్ అంజి, సోప్పరి బీసన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో
## రైతులకు ఇబ్బంది రావద్దు

**- తాసిల్దార్ ఝాన్సీరాణి**



**మల్దకల్ మే 11(జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్దకల్ మండల కేంద్రంలోని మొక్కజొన్న, బిజ్వారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అన్ని ఏర్పా ట్లు చేయాలని తాసిల్దార్ ఝాన్సీరాణి నిర్వాహకులకు ఆదేశించారు. సోమవారం మల్దకల్ మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, బిజ్వారంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను తాసిల్దార్ తనిఖీ చేశారు. రైతులకు త్రాగునీరు అన్ని సదుపాయాలు కల్పించి వచ్చిన సరుకులను రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని భద్ర పరచుకొని కేంద్రాలకు తరలించాలని రైతులకు సూచించారు. ఈమె వెంట జిపిఓ తదితరులు ఉన్నారు.

# బండిసంజయ్ ను మంత్రి పదవీనుండి భర్త రఫ్ చేయాలి

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి**



**నారాయణ పేట జిల్లా బ్యూరో మే11( జనంసాక్షి):** రాష్ట్రంలో సంచలనం మారిన మైనర్ బాలికపై అత్యాచారం బాధిత కుటుంబాన్ని వేధింపులకు గురి చేస్తున్న కేంద్ర హోం సహాయమంత్రి బండి సంజయ్ కొడుకు బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఒక మైనర్ బాలికపై అత్యాచారం చేసి బాలిక కుటుంబాన్ని అనేక వేధింపుల గురిచేసిన బాలిక కుటుంబం ఈనెల 8న షేక్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ తెలంగాణ పోలీసులు నామమాత్రపు కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం సమంజసం కాదని న్యాయం కోసం మైనర్ బాలిక బాధిత కుటుంబం ఆదివారం జరిగే ప్రధానమంత్రి మోడీ సభలో తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటామని చెప్పడంతో ఈ సమస్య బయటకు వచ్చిందని బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా భయపెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని కేంద్ర హోమ్ సహాయక శాఖలో ఉన్న బండి సంజయ్ బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి బాధిత కుటుంబాన్ని వేధించడం సరైనది కాదని ఆయన అన్నారు. బండి భగీరథను ఫిర్యాదు చేసి నాలుగు రోజులు గడిచిన ఇప్పటివరకు అరెస్టు చేసి పోక్సో కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించాల్సింది పోయి ఈనాటి వరకు అరెస్టు చేయకపోవడం శోచనాయకరమని అన్నారు. బాధిత కుటుంబానికి అన్ని రకాలుగా బి ఆర్ఎస్ అండగా ఉంటుందని కుటుంబాన్ని వేధిస్తున్న సంగప్ప, బండి సంజయ్ పై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. బాలిక కుటుంబాన్ని వేధింపుల గురి చేస్తే సహించేది లేదని ఆ కుటుంబానికి ఏదైనా జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ బాధ్యత అని ఆయన అన్నారు. ఇప్పటికైనా వెంటనే బండి భగీరథను సిట్ ఏర్పాటు చేసి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి విదేశాలకు పారిపోకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్ సుదర్శన్ రెడ్డి బుల్లెట్ రాజు కౌన్సిలర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్లలో నిండా ముంచారు

**- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్పందించి బాధితులకు న్యాయం చేయాలని**
**ఎమ్మార్పీఎస్,ఎల్ హెచ్ పి ఎస్,మాల మహానాడు సంఘాల డిమాండ్**



**బిజినేపల్లి మే 11 (జనంసాక్షి):** రిజర్వాయర్‌లో ఇండ్లు, భూములు కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న గిరిజనులను మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ వెంచర్ల పేరుతో అక్రమాలు చేసి వారిని నిండా ముంచాడనిదళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ ధ్వజమెత్తారు. అడుక్కునే వాడి కంచంలో చిల్లర కొట్టేసినట్టుగా, కట్టు బట్టలతో రోడ్డుపై పడ్డ ముంపు బాధితుల కడుపు కొట్టారన్నారు. సోమవారం మండల తహశీల్దారు కార్యాలయంలో మండల కేంద్రంలోని 101 సర్వే నెంబరులో జరిగిన వెంచర్ అక్రమాలపై అధికారులకు పిర్యాదు చేశారు. రెండు ఎకరాల భూమికి బదులు పక్కనే ఉన్న రైతుల భూములు కబ్జా చేసి 6.06 ఎకరాల్లో 120 వరకు ప్లాట్లు చేసి మోసం చేశారని అమాయక గిరిజనులైన అనేకాన్ పల్లి తండా ప్రజలకు విక్రయించారన్నారు. నేటికీ కిరణ్ పేరు మీదనే రెండు ఎకరాల భూమి ఉందని, తాను కబ్జా చేసిన భూమి కూడా పాత రైతుల పేరు మీదనే ఉందన్నారు. అధికార పార్టీకి చెందిన తన సోదరుడు తిరుపతయ్యతో కలిసి కర్రలు, రాళ్ళతో దాడులు చేసి మండలాన్ని రణరంగంగా మార్చారని ఆరోపించారు. ఈ దుర్ఘటనలపై స్థానిక ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ స్పందించి బాధిత గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. ఇలాంటి అక్రమార్కులపై రాజకీయాలకు అతీతంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. గంగానముని కురుమయ్య బాధితులకు బహిరంగ క్షమాపణలు చెప్పి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. గిరిజనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మండల వ్యాప్తంగా ఉన్న గిరిజనులతో కలిసి ఇరువురి ఇండ్లను ముట్టడిస్తామని ఎల్.ఎచ్.పీ.ఎస్ నాయకుడు మాన్య నాయక్ హెచ్చరించారు. తమలో కూడా కొందరు అక్రమార్కుల చెంచాలు ఉండటంతోనే మా గిరిజనులు అన్యాయానికి గురయ్యారని అన్నారు. బాధితుల పట్ల బెదిరింపులకు పాల్పడితే రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేస్తామన్నారు. ముందుగా చెంచాలు బుద్ధి మార్చుకొని బాధితుల పక్షాన పోరాడాలని, లేకుంటే తగిన బుద్ధి చెప్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, దశరథం, లక్ష్మణ్ నాయక్, బత్తుల వెంకటేష్, శివ నాయక్, గోపాల్ నాయక్, హన్మంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షా చట్టాలను కఠినంగా అమలు చేయాలి

**- సీఐ,ఎస్సైలకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ వినతి**




**మక్తల్, మే 11 (జనంసాక్షి):** బక్రీద్ పండుగ సందర్భంగా గోరక్షా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు మక్తల్ సీఐ రామ్‌లాల్, ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమాతను సకల దేవతా స్వరూపంగా భావిస్తూ వేదకాలం నుంచి ఆరాధిస్తున్నామని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, మానవ ఆరోగ్య రక్షణలో గోమాత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అయితే ప్రస్తుతం గోవులను విచ్చలవిడిగా వధించి మాంసాహారంగా వినియోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది టన్నుల గోమాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977లో అమలులోకి తీసుకువచ్చిన గోరక్షా చట్టం ప్రస్తుతం తెలంగాణలో అమల్లో ఉన్నప్పటికీ, రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా గోవధ కొనసాగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 48లో గోరక్షకు సంబంధించిన నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని సమర్థవంతంగా అమలు చేయడం లేదని విమర్శించారు. బక్రీద్ సందర్భంగా గోవధ మరింత పెరుగుతోందని, చట్ట అమలు యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గోవధశాలలను తక్షణమే మూసివేయాలని, ఆక్రమణలో ఉన్న గోచర భూములను విముక్తి చేయాలని, గుర్తింపు పొందిన గోశాలలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో గోశాలలు ఏర్పాటు చేయాలని, దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాల్లో గోవులను పెంచాలని సూచించారు. గో ఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులు, గోపోషకులకు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. అక్రమంగా తరలిస్తున్న గోవులను అడ్డుకునేందుకు ప్రధాన నగరాలు, పట్టణాల శివార్లలో ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, గో సంతతిని రక్షించడంతో పాటు అక్రమ రవాణా వాహనాలను సీజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి మల్లికార్జునరావు, జుట్ల హనుమంతు, జిల్లా బజరంగ్ దళ్ కో-కన్వీనర్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, గోరక్ష సంయోజక్ అనిల్, శివ, లింగం, రమేష్, నరేష్, శంకర్, రామాంజనేయులు, నవీన్, బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్‌కు ప్రతిభ పురస్కారం అందజేసిన ఎంపీ



**మల్దకల్ మే 11(జనంసాక్షి):** స్థానిక పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ కు చెందిన అడ్డాకుల గ్రేసి ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలయందు 549 మార్కులతో మల్దకల్ మండల టాపర్గా నిలిచి, సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో బిసిటి ఏవారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబాపూలే ప్రతిభ పురస్కారం నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లురవి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభ పురస్కారం అందుకున్న విద్యార్థిని అడ్డాకుల గ్రేసిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యేపై బిఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ పాషా**



**ఉర్కొండ మే 11, (జనంసాక్షి) ;** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పైన బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్ పాషా అన్నారు. పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో మండలంలోని గ్రామాలలో, తండాలలో సిసి రోడ్లు ఊరుకొండ పేట ,రేవల్లిలో కొత్తగా రెండు సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని ఇవన్నీ తెలవని టిఆర్ఎస్ నాయకులు అవాకులు చివాకులు పేలుతున్నారని ఎమ్మెల్యేని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డులు, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు,2 లక్షల రుణ మాఫీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రమేశ్ నాయక్, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులు వ్యక్తి వికాసాన్ని పెంపొందిస్తాయి

**- మండల విద్యాధికారి దీప్లా రాథోడ్**



**చిన్నశంకరంపేట మే 11(జనంసాక్షి):** విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వ్యక్తి వికాసాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపు నిర్వహించినట్లు మండల విద్యాధికారి భీమ్లా రాథోడ్ అన్నారు. సోమవారంమండల కేంద్రంలోని మాడల్ స్కూల్‌లో విద్యా వారోత్సోవాలో భాగంగా వేసవి శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ తోపాటు మండల విద్యాధికారి బీమ్లా రాథోడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వాణికుమారి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజు ఉదయం 8నుంచి 12 గంటల వరకు సమ్మర్ క్యాంపు ఈ నెల 11 నుండి 26 వరకు15 రోజులపాటు కొనసాగుతుందన్నారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేందుకే క్యాంపులని, విద్యార్థుల్లో దాగివున్న మానసిక ప్రశాంతత కోసం ఎంతో ఉపయోగపడ తాయన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిశీచాలి

**- జిల్లా కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలపై వినతులను జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 94 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శానిటరీ నాప్కిన్ మిషన్ అందచేత



**తూప్రాన్ మే 11(జనంసాక్షి): :** ఆదర్శ గ్రామ ఏర్పాటు లక్ష్యంగా మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామ పంచాయతీ కి స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా శానిటరీ నాప్కిన్ డిస్పెన్సెర్ మెషిన్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సర్పంచ్ మరాఠి నాగరాజు, పాలకవర్గం సభ్యులకు అందచేశారు. గ్రామంను అన్నిరంగాలలో అభివృద్ధి చేసుకోవాలని కలెక్టర్ సూచించినట్లు సర్పంచ్ తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డీపీవో యాదయ్య, డిఆర్డిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి హేమలత, ఉప సర్పంచ్ నాగమణి, వార్డు సభ్యులు సురేష్, దీపికా, స్వాతి, నరేష్, ఉదయ్, మనీషా, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు జల్లిపట్టే యంత్రంలో చిక్కుకుని మహిళా మృతి



**చేర్యాల,మే 11(జనంసాక్షి):** వడ్లు జల్లిపట్టే యంత్రంలో తలవెంట్రుకలు ఇరుక్కుని మహిళా కూలీ మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కాశగుడిసెల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల మండలం కాశగుడిసెలకు చెందిన షేక్ ఇమాంబీ(55) అనే మహిళ కూలీ ప్యాడి క్లీనర్ లో వడ్లు శుభ్రం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆమె తల వెంట్రుకలు యంత్రంలో చిక్కు కోవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న చేర్యాల ఎస్ఐ గూడ అపూర్వ రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొన్ని నెలల క్రితమే ఆమె కుమారుడు కిడ్నీలు చెడిపోయి మరణించడంతో ఈ కుటుంబంలో మరోసారి తీవ్ర విషాదం నెలకొంది. మృతురాలికి భర్త, నలుగురు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

## చిన్నారులకు సైకిల్స్ పంపిణీ చేసిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి టౌన్ మే 11(జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలోని 50 మంది చిన్నారులకు సోమవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ వేసవి సెలవుల్లో ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి చిన్నారులకు సూచించారు. ఎండలో సైకిల్స్ తొక్కవద్దన్నారు. తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకున్న చిన్నారులకు విడతల వారీగా సైకిల్స్ పంపిణీ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు 320 సైకిల్స్ పంపిణీ పూర్తయింది. మరో 600సైకిల్స్ పంపిణీ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జార్జ్, చిద్రుప్ప రఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**- ఎంపీడీవో దామోదర్**



**చిన్నశంకరంపేట మే 11(జనంసాక్షి):** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాలకు అప్లై చేసుకున్న దరఖాస్తు దారుల లబ్ధిదారులు సోమవారం ఉదయం 11.00 గం.లకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దామోదర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలకు గాను 69 మంది అప్లికేషన్లు లబ్ధిదారులు హాజరయ్యారని తెలిపారు.2025-26 సం. నకు గాను SC కార్పొరేషన్ ఎలక్ట్రికల్ 2&3 విల్లర్ మరియు పాడి పశువులకు దరఖాస్తు చేసుకున్నవారు, ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో 69 మంది అప్లై చేసుకోగా 49 మంది హాజరైనట్లు తెలిపారు?

## తల్లుల త్యాగాలను మరవద్దు

**- అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్ డే**




**అమీన్‌పూర్, మే 11 (జనంసాక్షి):** కనీ పెంచి పెద్ద చేసిన తల్లుల త్యాగాలను మరిచిపోవద్దని అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలరెడ్డి పేర్కొన్నారు. అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మదర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి తల్లిని ఎప్పటికీ మర్చిపోవద్దు అన్నారు. వారి త్యాగాలకు వారికి ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ సభ్యులు ఆయా కాలనీల ప్రతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెజ్జంకి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏసీ ఫంక్షనల్ నిర్వహణకు టెండర్లు

**బెజ్జంకి,మే 11,(జనంసాక్షి):** బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఏసీ ఫంక్షన్ హాల్ నిర్వహణకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మంచాల శ్రీనివాస్ తెలిపారు.రెండు సంవత్సరాల కాలపరిమితికి టెండర్ నిర్వహించనున్నట్లు,సంవత్సరానికి రూ.12 లక్షల నిర్వహణ రుసుము నిర్ణయించినట్లు పేర్కొన్నారు.టెండర్‌లో పాల్గొనదలచిన వారు మే 20లోపు రూ.50 వేల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ చెల్లించి పిఎసిఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## కట్టకింద హనుమాన్ దేవాలయమును దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్



**మెదక్ మే 11 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలో కట్టకింద హనుమాన్ దేవాలయములో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో భజనలు హనుమాన్ చాలీసా పారాయణంతో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ ల్దాస్ మల్లేష్ గౌడ్. ఓబిసి మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్. కిసాన్ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ. ఎండోమెంట్ కన్వీనర్ లోకేష్. జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి నల్లాల విజయ్. సర్దన శ్రీనివాస్. అల్లం మధు.. మదూరి యాదన్న మంగ లక్ష్మీనారాయణ గౌడ్ మంగా కిషన్ గౌడ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి ఆధ్వర్యంలో వరి,మొక్కజొన్న కొనుగోలుపై అధికారులు,మిల్లర్లతో సమావేశం

**- పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కల్వకుర్తిరూరల్,మే 11,(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖ జీవన్ రెడ్డి గార్డెన్స్‌లో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వరి,మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులు,మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ప్రస్తుత సీజన్‌లో రైతుల నుంచి వరిధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియనువేగవంతంచేయడం,క్షేత్రస్థాయిలోఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంపై ఆయన జిల్లాఅధికారులతో చర్చించారు. కొనుగోలు కేంద్రాల వద్దరైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం,మౌలిక సదుపాయాల కల్పన,గ్రేడింగ్, రవాణాలో జాప్యం జరగకుండా చూడటంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిఅ ధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం మద్దతు ధరకే ధాన్యం, మొక్కజొన్న సేకరిస్తుందని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రతిగింజనుసేకరించేలాప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు.ఈ సమావేశాల్లో జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల శాఖ,వ్యవసాయ శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా హెల్పింగ్ హాండ్స్

**చేర్యాల, మే 11(జనంసాక్షి):** చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన బిల్లం భూమయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి ఖర్చుల భారం మోయలేక, సరైన వైద్యం అందక కన్నుమూశారు. భూమయ్య మరణంతో ఆ కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడింది. ఆయనకు ఐదు సంవత్సరాల చిన్న పాప ఉంది. ప్రస్తుతం ఆ ఇంట్లో కనీసం పూట గడవడానికి తినడానికి బియ్యం, ఇతర వనరులు లేక తన భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆయన భార్య, అయిదేళ్ల పసిపాపను పట్టుకుని దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ చేరదీసి ఆ పాప భవిష్యత్తు ఆకలితో ఆ కుటుంబం అలమటించకూడదని హెల్పింగ్ అండ్ స్వచ్ఛంద సంస్థ దాతల ద్వారా 50 కిలోల బియ్యం రెండు నెలలకు సరిపడా కిరాణా సామాను, పదివేల నగదు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీల శివకుమార్ గుప్తా, అయిత సంపత్ కుమార్ గుప్తా, గందే వేణు గుప్త, తోట్డుపునూరి జగదీశ్వర్ గుప్తా, వేచరేణి గ్రామస్తులు యాసరేని లక్ష్మీపతి, దేవనబోయిన నర్సింలు, తాడురి మహేష్, ఏనుగుల యాదగిరి, కల్లాటి రమేష్, దేవనబోయిన సతీష్, ఏనుగుల శ్రీకాంత్, కల్లాటి రఘుపతి, పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**పెద్ద శంకరంపేట మే 11 (జనంసాక్షి):** పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణ ఖేడ్ మల్లే సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటతో పాటు మండల పరిధి లోని బద్దారం గ్రామాలలో ఇంద్రమ్మ నూతన గృహప్రవేశ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభుదాస్ ఎంపీడీవో క్రాంతి కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు నారాగౌడ్ మురళి పంతులు పెరుమాండ్లు గౌడ్ సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## కామారం తండాలో మొదటి విడత జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ



**చిన్న శంకరంపేట మే 11(జనంసాక్షి):** చిన్న శంకరంపేట మండలం కామారం తండాలో జననగన సర్వే సోమవారం ప్రారంభించారు. ప్రజలందరూ జననగరణ సర్వేకు సహకరించాలని సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ స్వర్ణలత, సూపర్వైజర్ కుషాల్,ఎన్యూమరేటర్స్ విజయ, విద్యాసాగర్, ఉపసర్పంచ్ విజయ, వార్డ్ మెంబర్స్, జూ. మోహన్, + చందర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో 15 రోజుల సమ్మర్ క్యాంప్ ను కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిని పద్మా రెడ్డి ఆధ్వర్యంలో ఎంఈఓ జయరాములు, మున్సిపల్ చైర్మన్ అక్క శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. పెబ్బేరు కేజీబీవీలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్స్ ల్యాబ్, ఆటపాటలకు సంబంధించిన అన్ని రకాల గేమ్స్ కిడ్స్, పౌష్టికాహారం తో పాటు, శుద్ధ నీటి సౌకర్యం, తదితరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు విద్యలో రాణించాలని శక్తివంతమైన విద్యార్థినిలుగా ఉన్నత విద్యలను అభ్యసించి మంచి ఉద్యోగాలు సంపాదించుకొని వనపర్తి జిల్లా పేరును నిలబెట్టాలని, ఆకాంక్షించారు. అనంతరం ఎస్ఓ పద్మా రెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో 15 రోజుల సమ్మర్ క్యాంప్ లో వనపర్తి జిల్లాలోని 15 కేజీబీవీ ల నుండి 120 మంది విద్యార్థుల తో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం చే విద్యార్థినిలకు మ్యూజిక్, డాన్స్, పెయింటింగ్, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్, యోగ మరియు కరాటే వంటి స్కిల్స్ నేర్పించడం జరుగుతుందని విద్యార్థినిలు చక్కగా ఆసక్తితో నేర్చుకోవాలని సమ్మర్ క్యాంప్ ను కూల్ క్యాంపుగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర, GCE O ఇందిరా దేవి, నరసింహా గౌడ్, స్రవంతి, అధ్యాపక బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బీరప్పను దర్శించుకున్న రాజిరెడ్డి శ్రేణులు



**శివ్వంపేట మే 11 (జనంసాక్షి) :** దేవుడి దయతో ఈ ఏడాది సంమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడిని కోరుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గోమారం గ్రామంలో కుర్మాకుంటి కులస్తుల ఆధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప స్వామి జాతర ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాజిరెడ్డి సోమవారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ హైమావతి ఆంజనేయులు, సికింద్లాపూర్ సర్పంచ్ అరుణ రెడ్డి, గోమారం ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, ఇతర ముఖ్య నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ**



**బెజ్జంకి,మే 11,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన మాతంగి సంతోష్‌కు మంజూరైన నూతన ఇంటికి సోమవారం ఘనంగా గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ హాజరై కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుడు మాతంగి సంతోష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పులి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కలుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఎర్రల జానకి రాజు,ఉపసర్పంచ్ చింతలపల్లి పద్మ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైడిపల్లి శంకర్,పులి శ్రీనివాస్,బొమ్మరవేణి సంతోష్,గర్రెపల్లి అంజయ్య,వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్,సొల్లు బాలయ్య, తడకపల్లి పవన్,న్యాలం శారద శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**పెద్ద శంకరంపేట మే 11 (జనంసాక్షి):** మెదక్ జిల్లా. పెద్ద శంకరంపేట్. పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ కంపౌండ్ వాల్ నిర్మాణానికి సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ రేణుక శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజు గౌడ్, ఎంపీడీవో క్రాంతి కుమార్, పేట విద్యాధికారి శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష ఉపాధ్యాయులు సత్యకుమార్ సుధీర్, లక్ష్మణ్, నాయకులు రాయినిమధు సుధన్, నారా గౌడ్, మురళి పంతులు, సుభాష్ గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెరుమాండ్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమా సంగమేశ్వరుడికీ సకృత రుద్రాభిషేకం

**శివ్వంపేట మే 11 (జనంసాక్షి):** మర్రి చెట్ల నీడన మహాదేవుడు కొలువైన క్షేత్రం మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులో ఉన్నది. ఈ ఉమా సంఘామేశ్వర స్వామి దేవాలయానికి జంట నగరాలతోపాటు ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సంగమేశ్వరులను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి, గౌరీ పూజలు జరిపి ఆతర్వాత శివుడికీ సకృత రుద్రాభిషేకం వేద మంత్రోర్చరనాల మధ్యన అత్యంత వైభవంగా జరిపించారు. అనంతరం వేద పండితులు మంగళ హారతి, మంత్ర పుష్పం లను పాటించారు, చివరగా అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు గోళీపల్లి కవిత హన్మంత్ రెడ్డి లతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్లోడింగ్ లో సమస్యలు తలెత్తకుండా మిల్లర్లు సమన్వయంగా వ్యవహరించాలి

**- కొల్చారంలో మండల కేంద్రంలోని ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం, సత్య సాయి రైస్ మిల్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**కొల్చారం, మే 11( జనంసాక్షి):** రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగు తుందని కొనుగోలుకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు, అన్లోడింగ్ లో సమస్యలు తలెత్తుకుండా మిల్లర్లు సమన్వయంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కొల్చారం మండల కేంద్రంలోని ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలు, గన్ని బ్యాగ్ లు సరిపడా పంపిస్తున్నారా లేదా?కేంద్రాలకు కేటాయించిన లారీలు వస్తున్నాయా? లేదా? అలాగే నమోదు అయిన ఓపీఎంఎస్ వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొల్చారం మండల కేంద్రంలో ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 13 లారీల ధాన్యం ఈ సెంటర్ నుండి సత్యసాయి రైస్ మిల్లుకు తరలించడం జరిగిందని ఈ సెంటర్లో హమాలీల కొరత లేదని వెల్లడించారు.క్షేత్రస్థాయిలో సివిల్ సప్లై అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో శ్రీనివాస చారి. సొసైటీ చైర్మన్ మనోహర్. సీఈవో కృష్ణ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులకు సన్మానం



**కోహెడ మే 11 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాసులు ప్రారంభించారు. ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ ప్రదీప్ 490/500 రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించటం జరిగింది. అలాగే కలశాల జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిపిన అధ్యాపకులను సర్పంచ్ సుజాత అభినందించారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జీ ప్రిన్సిపల్ కోతి యాదగిరి, వెంకటరెడ్డి, నరేష్, నీరజ, శ్రీనివాస్, చిరంజీవి, నరేశ్ విద్యార్థిని, విద్యార్థులు

## అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన



**కోహెడ మే 11 (జనంసాక్షి):** మండలంలోని తంగళ్ళ పల్లి గ్రామ శివారులోని కస్తూరిబా పాఠశాల ఆవరణలో అదనపు తరగతి నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బోయిని సంపత్ సర్పంచ్ అధ్యక్షతన స్కూల్ నూతన తరగతి గదులు నిర్మాణం చేయుటకు పని ప్రారంభోత్సవ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్వేద లక్ష్మణ్ , వార్డుసభ్యులు యాటెల్లి మౌనిక ,పడాల.రజిని ,చుక్క లీల ,మౌటం.శ్రీనివాస్ ,ఏ ఎం సీ చైర్ పర్సన్ బోయిని నిర్మల- జయరాజు, ఏ ఎం సి డైరెక్టర్ పులి రాజు, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం డైరెక్టర్ చిగిరి కొమురయ్య, గ్రామ పెద్దలు బండిపెల్లి నారాయణ , కొత్తూరి రాజేందర్ , చెప్యాల చంద్రయ్య , చుక్క ఎల్లయ్య, యాటెల్లి రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, మండల నాయకులు బందెల బాలకిషన్, వేల్పుల వెంకటస్వామి, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ జనగణనలో భాగస్వాములు కావాలి

**- నేడు జనగణన-2027 అవగాహన మారథాన్ రన్ వాక్**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి, మే 11(జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ జనగణనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..

జనగణన- 2027 కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ నెల 12వ తేదీ మంగళవారం ఉదయం 7:30 గంటలకు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఐబి వరకు మారథాన్ రన్/వాక్ నిర్వహించనున్నట్లు తెలిపారు.దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన కీలక ఆధారమని, ప్రతి పౌరుడు జనగణనలో తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు.ఈ మారథాన్ రన్‌లో యువత, విద్యార్థులు, అన్నిశాఖల ఉద్యోగులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## విద్యార్థులు సృజనాత్మకను పెంపొందించుకోవాలి

**- తాసిల్దార్ ఝాన్సీరాణి**

**మల్దకల్ మే 11(జనంసాక్షి):** మండల కేంద్రంలోనిస్థానిక పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారంవేసవి శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్దకల్ మండల తహసీల్దార్ ఝాన్సీరాణి,మండల అభివృద్ధి అధికారి ఆంజనేయరెడ్డి, సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,మండల విద్యా శాఖాధికారి జి.సురేష్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులకు అభ్యాస సామగ్రి పంపిణీ చేసి,వేసవి శిబిరం ద్వారా విద్యార్థులు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలువివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ్యినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు.



## శ్రీ పోచమ్మ అమ్మవారి వార్షికోత్సవ పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ మే 11 (జనంసాక్షి):** హవేలీఘన్పూర్ మండలం లోని శ్రీ పోచమ్మ అమ్మవారి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ పోచమ్మ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడంలో ఇలాంటి ఉత్సవాలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల సాయిలు, నాయకులు రామచంద్రారెడ్డి, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు సీనియర్ నాయకుల లక్ష్మారెడ్డి,మల్లుపల్లి సర్పంచ్ ఇమ్మడి నరేష్, హవెలిఘనపూర్ గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, కుర్మ పోచయ్య, గుండ.సత్యనారాయణ, శ్రీపాల్,నల్ల లక్ష్మీనారాయణ, నోముల శ్రీకాంత్, కమ్మరి ఆంజనేయులు, దొమ్మాట రవీందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ చింతగట్టు గరుడ ఆంజనేయ ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు

**- పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలి**

**- ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా - రవీంద్ర ప్రసాద్**



**నంగునూరు మే 11(జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో తిమ్మాయిపల్లి ,కొనాయిపల్లి, కొండపాక మండలంలోని బందారం మూడు గ్రామాల శివారు సరిహద్దుల్లో చింతగుట్ట పై వెలసిన శ్రీ గరుడా ఆంజనేయ ఆలయంలో 74 అడుగుల ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం పూజా కార్యక్రమాలు రెండవ రోజు సోమవారం ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు గణపతి పూజ , పంచ వాక్య, పుణ్యా వచనం, మండపస్థితి, ఆహ్వాయిత దేవతాపూజనం, మన్య సూక్త హోమం, నవగ్రహ హోమం, స్థాపితం ,మండల హోమం, పలు పూజా కార్యక్రమాలు పురోహితులు శ్రీ పాద శర్మ , వారి బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా -రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మంగళవారం రోజు హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున హోమం పూజ కార్యక్రమాలు అదేవిధంగా పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాలు , సాయంత్రం 4 గంటల తర్వాత విగ్రహం ఒంటెపై మరియు గుర్రం రథం శోభాయాత్రతో పాటు, బైక్ ర్యాలీ ఉంటుంది కావున పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది కాషాయ పార్టీ

**- మోడీ సభ విజయవంతంతో భాజపా శ్రేణుల్లో ఉత్సాహం**

**- బిజెపి వైపు యువత, మహిళల చూపు**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్**



**సంగారెడ్డి, మే 11(జనంసాక్షి):** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుని కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ , ఎడ్ల రమేష్ లు ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభ విజయవంతం కావడంతో సోమవారం బీరంగూడ లో వారు మాట్లాడుతూ... తెలంగాణలో అధికారంలోకి రాబోయేది బిజెపి ప్రభుత్వమే అన్నారు. హైదరాబాదులో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభ విజయవంతంతో భాజపా శ్రేణుల్లో ఉత్సాహం నింపింది అన్నారు. సభను విజయవంతం చేసిన లక్షలాది మందికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలోని యువత, మహిళలు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై భాజపా వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ డివిజన్ అధ్యక్షులు ఆగరెడ్డి , అమీనపూర్ డివిజన్ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ , ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి , శ్రవణ్ , లక్షణ్ గుప్తా , మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి తులసి , రమాదేవి , సునీత , ప్రభాకర్ , పాండురంగరావు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాల వాడకంపై జాగ్రత్తలు తీసుకోవాలి

**- చేర్యాల వ్యవసాయ శాఖ ఏడీఏ రాధిక**
**- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే అంశంపై అవగాహన**



**చేర్యాల, మే 11(జనంసాక్షి) :** ఎరువులు విత్తనాల కొనుగోలు చేసే ముందు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చేర్యాల వ్యవసాయ శాఖ ఏడిఏ రాధిక రైతులకు సూచించారు. సోమవారం "రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు" అనే కార్యక్రమాన్ని కడవేరుగు గ్రామ రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రాధిక, శాస్త్రవేత్త డాక్టర్ జీ. నీలిమ మాట్లాడుతూ.. రైతులు సాగుకు అనుకూలంగా వారి రకాలైన కేఎన్‌ఎమ్ 1638, బీపీటీ 5204,డబ్ల్యూజీఎల్ 44 ఇవ్వర్స్ ప్రకారం యూరియా వాడకం వివిధ పంటలలో మోతాదు రసాయనాలు అవసరాన్ని బట్టి వినియోగం నేల సంరక్షణ, పచ్చి రొట్టె వాడకంపై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ సునీత మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు వివిధ బండల్లో సాగునీటి ఆదా, ప్రత్యామ్నాయ పంటల సాగు, అడవి పందులు, కోతుల బెడద అన్ని ప్రాంతాల్లో యజమాని పద్ధతుల లాంటి అంశాలపై రైతులకు సలహాలిచ్చారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాలు సాగు చేయమన్నారని లింగాకర్షగా బుట్టలు ఉపయోగాలు వరిలో ముగి పురుగు, పత్తి గులాబీ రంగు పురుగు వల్ల కలిగే నష్టాలు వాటి పరిష్కారం కోసం రైతులకు వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించి దిగుబడును రాబట్ట పచ్చని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పులి భోగేశ్వర్, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గుప్తా, ఏఈఓ శ్రావ్య, ప్రవీణ్, ఉప సర్పంచ్ రాజబాబు, సురేందర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**కెటిదొడ్డి, మే 11(జనంసాక్షి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం కె.టి.దొడ్డి మండలం నందిన్నె గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా అదనపు తరగతి గదులను, వేసవి శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేరమ్స్, చెస్ ఆడి ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని, త్వరలోనే మండల కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్' పాఠశాలను ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు 24 రకాల వస్తువులతో కూడిన కిట్లు, పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందిస్తామన్నారు. అక్షరాస్యత శాతాన్ని పెంచాలని, బాల్య వివాహాలను అరికట్టేందుకు సర్పంచులు, ఉపాధ్యాయులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లక్ష్మి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బండి భగీరథను అరెస్టు చేయాలని వినతి పత్రం అందజేత

**- వెల్దండ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి**



**వెల్దండ మే 11 (జనంసాక్షి) :** హైదరాబాదులో బుద్ధ భవన్ లో తెలంగాణ మహిళా కమిషన రేట్ లో సెక్రటరీకి వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమ కారురాలు మాజీ జెడ్పిటిసి, కల్వకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ డాక్టర్ విజితా రెడ్డి సోమవారం వినతిపత్రం అందజేశారు .బేటి బచావో కాదిది. బేటికో బచాలో విధంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తప్పించాలని, బండి సంజయ్ కుమారుడు భగీరథ పై నమోదైన ఫోక్సో కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు . పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషను లో సాయి భగీరథ పై కేసు పెట్టడానికి వెళ్ళిన బాధితుల కు పోలీసు కంప్లైట్ తీసుకోలేదు, తరువాత నిరసనల నేపథ్యంలో తరువాత కేసు నమోదు చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పలువురు మహిళా నేతలు, వీర ప్రజాసంఘాల నాయకురాలు పాల్గొన్నారు.

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

**- కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలి**
**- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 11(జనంసాక్షి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన మైనర్ బాలిక లైంగిక దాడి ఆరోపణల కేసులో పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని అతడిని అరెస్టు చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మైనర్ బాలికపై జరిగిన ఘటన అత్యంత దారుణమైందని, ఇలాంటి సంఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయని అన్నారు. బాధితురాలు చిన్నారి కావడంతో ఈ కేసును అత్యంత సున్నితంగా తీసుకుని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, సాధారణ ప్రజలపై ఒక విధంగా అధికార పార్టీల నాయకుల కుటుంబ సభ్యులపై మరో విధంగా వ్యవహరించడం సరికాదని స్పష్టం చేశారు.బండి భగీరథ్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. తన కుమారుడిని రక్షించేందుకు బండి సంజయ్ కుమార్ తన పదవి ప్రభావాన్ని ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వమే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతోందని ఆరోపించారు. నిందితుడు ఎవరి కుమారుడైనా చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వం నిరూపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు న్యాయం జరగకపోతే మహిళలు, చిన్నారుల భద్రత ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం నేరాల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒక కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి తన కుటుంబ సభ్యుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పదవిలో కొనసాగడం సరికాదన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ముందుగా ఆయన పదవి నుంచి తప్పుకోవాలని పేర్కొన్నారు.

# హెచ్ పి.వి వాక్సిన్ పై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 11 (జనంసాక్షి):** హెచ్ పి. వి వాక్సిన్ పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో హెచ్ . పి . వి వాక్సిన్ పై, ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలపై, సి ఎస్ ఆర్ నిధులపై, ఉపాధి హామీ పథకం, జనగణన పై, సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 14 నుంచి 15 మధ్య వయస్సు గల బాలికలందరికి హెచ్.పి.వి వ్యాక్సిన్ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వ్యాక్సిన్ పై ముందుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యాక్సిన్ వల్ల ఉపయోగాలను వివరించాలన్నారు. ఈనెల 13 నుంచి 21 వరకు జరిగే ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో రాయడానికి కావలసిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. పరిశ్రమలు సి ఎస్ ఆర్ నిధులను సమాజ హితం కోసం అందించాలని పిలుపునిచ్చారు. ఐటిఐ, డిప్లమా, పాలిటెక్నిక్ విద్యార్థులు నేషనల్ అప్రెంటిషిప్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ కార్మికుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వందరోజుల పని కల్పించి ఉపాధి కల్పించాలన్నారు. జనగణన లో ప్రజలందరి భాగస్వామ్యం చేయాలన్నారు. ఈరోజు నుంచి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభమైందని, దానిని సక్రమంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని మాధురి, మెడికల్ సూపరిండెంట్ సునీత దేవి, డి సి హెచ్ శివ దయాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ సంవత్సరం ఇండ్లకోట త్వరలోనే మంజూరు

**- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**



శివ్వంపేట మే 11 జనంసాక్షి : ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల కోట త్వరలో ప్రభుత్వం కేటాయిస్తుందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కోటా ద్వారా ప్రభుత్వం నుండి మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధృవ పత్రాలను సోమవారం ఆమె మండల కేంద్రమైన శివంపేటలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇండ్లు మంజూరయ్యాలా కృషి చేస్తానన్నారు. అలాగే వర్షాకాలం రాబోతున్నందున ఇండ్ల నిర్మాణపు పనులను వీలైనంత తొందరగా మొదలు పెట్టి సొంతింటి కలలను నిజం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఏర్పాట్లపై నిర్లక్ష్యం పలువురి అసహనం

ఎమ్మెల్యే కోటా ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రమైన శివంపేటలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశంలో కార్యాలయ అధికారులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో లబ్ధిదారులు, పలువురు ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, జర్నలిస్టులకు సమావేశంలో సరైన ఏర్పాట్లు లేక అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో స్థానికంగా అధికారులు మొద్దు నిద్రలోకి జారుకుంటున్నారని వారికి సరైన పని విధానమే తెలియకుండా పోతుందని పలువురు విస్మయం వ్యక్తం చేశారు.

## శ్రీరంగాపురం మండలంలో జనగణన సర్వే ప్రారంభం



**శ్రీరంగాపూర్ మే 11 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం చేపట్ట నున్న 2027 జనగణన తొలి విడత కార్యక్రమంలో భాగంగా ఈ రోజు(సోమవారం 11-05-2026) నుంచి ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చే ఎన్యుమారెటర్లకు ప్రజలు సహకరించాలని మండల తహసీల్దార్ ఆర్ వరలక్ష్మి కోరారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్యుమారెటర్లు అడిగే ప్రశ్నలకు నిజమైన సమాచారం ఇవ్వడంతో పాటు అవసరమైన పాత్రలు సిద్ధంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల అందించే వివరాలను గోప్యంగా ఉంటాయని తెలిపారు. ప్రజల ఎలాంటి అపోహలకి లోనుకాకుండా అధికారులకు సహకరించి మండలంలో నిర్వహించే జనగణన సర్వే విజయవంతం చేయాలి అన్నారు.

# జనగణనలో ఖచ్చితమైన సమాచార నమోదు చేయాలి

**ప్రజలు జనగణనలో భాగస్వాములు కావాలి**
**నాగర్‌కర్నూల్‌లో 2027 జనగణ కార్యక్రమం వేగవంతం**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**
**ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న ఎన్యూమరేటర్లు**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే11(జనంసాక్షి):** సోమవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ, మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ రోడ్ నెంబర్--3 ప్రాంతంలో కొనసాగుతున్న 2027 జనగణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల వివరాలు నమోదు చేస్తున్న సిబ్బందితో మాట్లాడి, సమాచార సేకరణలో ఎలాంటి లోపాలు లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి తదితర వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రణాళికా రూపకల్పనలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. 2021లో జరగాల్సిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడిందని, స్వాతంత్ర్యం తర్వాత ఇది 16వ జనగణన కాగా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తర్వాత జరుగుతున్న తొలి జనగణన ఇదేనని పేర్కొన్నారు. అలాగే, తొలిసారిగా డిజిటల్ విధానంలో జనగణన నిర్వహించడం విశేషమన్నారు.స్వీయ గణన విధానాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టి జనగణన ప్రక్రియలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. కుటుంబ సభ్యులు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఇందులో 34 ప్రశ్నలు ఉండగా కేవలం ఐదు నిమిషాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని వివరించారు.జనగణన ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి వివరాలను సేకరిస్తున్నారని, అనుభవజ్ఞులైన సిబ్బందిని సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందించామని వెల్లడించారు. అలాగే వారికి ప్రత్యేక ఐడీ కార్డులు జారీ చేశామని, ఇంటికి వచ్చిన సిబ్బందికి ప్రజలు సహకరించాలని, అధికారిక సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డులపై క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దాన్ని స్కాన్ చేస్తే అధికారిక వెబ్‌సైట్‌లో వారి పూర్తి వివరాలు కనిపిస్తాయని తెలిపారు. జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.జనగణ సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారం ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా తదితర వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మిషన్ భగీరథ నీటి సరఫరా మెరుగుపరచాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక**



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 11(జనంసాక్షి):**నారాయణపేటజిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో నెలకొన్న తాగు నీటి సమస్య పరిష్కారం కోసం మిషన్ భగీరథ నీటి సరఫరాను మరింత పెంచి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, హెచ్‌ఓడీలతో మెడికల్ కాలేజీ,జిల్లా ఆస్పతి నీటి సమస్యపై కలెక్టర్ చర్చించా రు. ప్రస్తుతం ఆస్పత్రికి చేస్తున్న నీటి సరఫరాతో పాటు అదనంగా పెంచి సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీ రథ గ్రిడ్ ఈ.ఈ శ్రీనివాస్ కు సూచించారు. నాలుగైదు రోజులలో ఆస్పత్రికి అదనంగా నీటిని సరఫరా చేస్తామని ఈ ఈ రంగారావు కలెక్టర్ కు తెలి పారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, జిల్లా ఆస్పత్రి హెచ్‌ఓడీ శ్రీని వాసులు పాల్గొన్నారు.

## శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మండల విద్యాధికారి చంద్రుడు**

**వెల్దండ మే 11 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి చంద్రుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, ప్రిన్సిపాల్ శ్రీధర్, పురుషోత్తం చారి, సైదులు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న గంజాయి నిందితులను త్వరలోనే పట్టుకుంటాం

**- ఎస్సై జె.నరేష్ కుమార్**
**- గంజాయి అమ్మితే కఠిన చర్యలు తప్పవు**



**వీపనగండ్ల, మే 12 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల వర్థిల్లు వల్లభాపురం ఎక్స్ రోడ్ దగ్గర ఆటోలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకోవడం జరిగింది. స్థానిక ఎస్సై జె.నరేష్ కుమార్ వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో పెతావత్ రమేష్ అనే వ్యక్తి టీజీ 15 టీ 2571 నంబర్ గల ఆటోలో సీటు కింద 15 గ్రాములు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామని స్థానిక ఎస్సై తెలిపారు. నిందితుని పట్టుకొని విచారించగా గత కొన్ని సంవత్సరాలుగా తెల్ల రాళ్లపల్లి తండాకు చెందిన సంతోష్ నిఖిల్ సాయి కలిసి గంజాయి తాగే వాళ్లమని ఒప్పుకున్నట్లు ఎస్సై తెలిపారు.గంజాయి అమ్మితే అధిక డబ్బులు వస్తాయని ఆ డబ్బులు దురాశతో ఆ డబ్బులతో జల్సాలు చేయొచ్చని నిందితుడు తెలిపినట్లు అన్నారు.ఈ సంఘటనలో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు ఒక వ్యక్తిని పట్టుకొని చట్టపరంగా కేసు నమోదు చేసి జైలుకు పంపినట్లు స్థానిక ఎస్సై తెలిపారు.పరారైన నిందితులను త్వరలోనే పట్టుకొని కోర్టుకు అప్పగిస్తామని తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా యువత గంజాయికి బానిస కాకుండా బంగారు భవిష్యత్తును ప్రణాళిక ప్రకారం తీర్చిదిద్దుకోవాలని అన్నారు.

## రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**మే11(జనంసాక్షి):** పెబ్బేరు మండలం జనుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు సోమవారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కమ్యూనిటీ పరమైన అభివృద్ధి జరగడం శుభసూచకమని గ్రామాలోని అన్ని సంఘాలు బలోపేతం అయిన రోజున గ్రామం బలపడుతుందని ప్రతిఒక్క సంఘం బలపడాలని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామాలలోని ప్రతి సంఘం అభివృద్ధి చెందాలని అందుకు; తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెడ్డి సేవా సమితి సభ్యులు నా మనసును తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే11(జనంసాక్షి):** సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కోర్టు కార్యాలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి. రమాకాంత్ ను, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా న్యాయవ్యవస్థ మరియు జిల్లా యంత్రాంగం పరస్పర సమన్వయంతో చేపట్టాల్సిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ప్రజలకు వేగవంతమైన న్యాయ సేవలు అందించడం, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన న్యాయపరమైన వ్యవహారాల్లో సమన్వయం పెంపొందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పరస్పర సహకారం వంటి అంశాలు చర్చకు చర్చించినారు, అదేవిధంగా జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు కీలక విషయాలపై కూడా ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు.

## శ్రీ బీరప్ప సమేత కారమతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి



**వెల్దండ మే 11 (జనంసాక్షి) :** వెల్దండ పట్టణ కేంద్రంలోని శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ బీరప్ప సమేత కారమతి కళ్యాణ మహోత్సవానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వార్ల కళ్యాణంలో పాల్గొన్నారు .అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. శ్రీ బీరప్ప స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో..ఆలయ కమిటీ సబ్యులు చిందం కృష్ణయ్య, తంబాల్, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తల మధ్య గొడవ ఆత్మహత్య చేసుకున్న భర్త

**- భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఏఎస్ఐ వెంకటేశ్వర్లు**

**రేవల్లి, మే 11 (జనంసాక్షి):**
తన భార్యతో గొడవ పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన రేవల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది స్థానిక ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం రేవల్లి గ్రామానికి చెందిన వడ్డెమాన్ శివారెడ్డి తండ్రి బుచ్చారెడ్డి (55), ఇతనికి ఇద్దరు కుమారులు కలరు. తేదీ 06.05.2026 రోజు తన బార్య శారదతో గొడవపడ్డాడు. దీంతో మనస్తాపం చెంది తన వ్యవసాయ పొలానికి వెళ్ళి గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నాగర్ కర్నూల్ గాయత్రి హాస్పిటల్ కి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడి నుండి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి కి తీసుకెళ్లి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 12:30 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బార్య శారధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## జనగణన సర్వే పరిశీలించిన జిల్లా బృందం

**పెబ్బేరు మే 11 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటింటి జన గణన సర్వేను జిల్లా బృందం పరిశీలించారు. సోమవారం పెబ్బేరు కూర పరిధిలోని నాలుగో వార్డు జర్నలిస్ట్ కాలనీ లో సర్వే సూపర్వైజర్ చిన్న రాములు ఆధ్వర్యంలో జనగణన సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి నెంబర్ వేసి మూడు రోజుల్లో పూర్తి వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఇట్టి సర్వేను పరిశీలించడానికి జిల్లా జనగణన సర్వే అధికారులు స్వయంగా పరిశీలించారు. నిర్లక్ష్యం వహించరాదని ఎప్పటికప్పుడు వివరాలు సేకరించి ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, సిబ్బంది రాముడు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకం : జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్




**మెదక్ మే 11(జనంసాక్షి):** జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వామ్యులు కావాలి. పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి రాందాస్ చౌరస్తా వరకు మారథాన్ వాక్ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించిన కలెక్టర్. జనగణన ట్యాబ్లు ఆవిష్కరించిన కలెక్టర్. జనగణన 2027లో భాగంగా సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు మొదటి దశ జనగణనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో.. కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి మారథాన్ వాక్ కార్యక్రమాన్ని పాల్గొని ఇంటింటి సందర్శనతో అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జనగణన ట్యాబ్లు ఆవిష్కరించారు


**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...**

చాలా సంవత్సరాల తర్వాత భారతదేశంలో జనగణన చేయడం జరుగుతుందని, 2021లో జనగణన జరగాల్సింది ఉంది కానీ కోవిడ్ కారణంగా జరగలేదని, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చేస్తున్న జనగణన ఇది 16వసారి, మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇది మొదటి జనగణన అని, మొదటి సారి డిజిటల్ విధానంలో ఈ జనగణన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని, అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. జనగణనలో పాల్గొనే సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డుల మీద క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్‌సైట్‌లో పొంది ఉంచిన వారి పూర్తి వివరాలు వస్తాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వాముయలు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉంటుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి రాజు, మెదక్ ఆర్డీవో రమాదేవి, డీఎఫ్ఓ జోజి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరిగుంతం గ్రామంలో గ్రామసభకు సర్పంచ్ గెర్హాజరు

**- సర్పంచ్ వైఖరి పై వార్డు సభ్యులు, గ్రామస్తుల ఆగ్రహం...**





**కొల్చారం, మే 11,(జనంసాక్షి):** గ్రామ సర్పంచ్ ఒంటెద్దు పోకడలపై గ్రామస్థులు, వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోమవారం కొల్చారం మండలం వరిగుంతం లో జరిగింది. సోమవారం ఉదయం గ్రామసభ నిర్వహించనున్నట్లు సాటింపు వేయడం తో గ్రామస్తులు వార్డు సభ్యులు ఉపసర్పంచ్ వీరేశం తదితరులు హనుమాన్ మందిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. అయినప్పటికీ సర్పంచ్ గ్రామంలోనే ఉండి గ్రామ సభకు రాలేదు. సర్పంచ్ గ్రామపంచాయతీ పనులు తన ఇష్టం ఉన్న పద్ధతిలో చేస్తున్నట్లు వార్డు సభ్యులు గ్రామసభలు ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించడం పై సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు, వార్డు సభ్యులు ఆరోపించారు. వెంటనే సర్పంచ్ తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని గ్రామాభివృద్ధి విషయంలో పంచాయతీ నిధుల ఖర్చుల విషయంలో వార్డు సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులు వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.

**డిపిఓకు - జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేత:**

గ్రామ పంచాయతీ నిధుల అవకతవకలకు పాల్పడిన గ్రామ సర్పంచ్ పై చర్య తీసుకోవాలని డిపిఓ కు మరియు జిల్లా కలెక్టర్ కు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీదేవి,ఉప సర్పంచ్ బాంచ వీరేశం, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ లు అక్క గారి శ్రీధర్ గౌడ్, నీరుడి లక్ష్మయ్య, లంబాడి చందర్, సహకార సంఘం అధ్యక్షులు చిన్నారపు ప్రభాకర్ ,మాజీ అధ్యక్షులు గుడాల నరసింహులు, మాజీ ఎంపిటిసి తుడుము రామకృష్ణ, ఎండి సాజిత్ ఖాన్, గ్రామ పెద్దలు దండు ప్రశాంత్ తేజ,ఆకుల పెంటయ్య, జోగిపేట విట్టల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలి

**- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు**



**చేర్యాల మే 11 (జనంసాక్షి):** కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, కుమారుడిని అరెస్టు చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు సోమ వారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ (భగీరథ్)పై మైనర్ బాలికపై లైంగిక వేధింపులు, అత్యాచార ఆరోపణలతో పోక్సో కేసు నమోదు కావడంపై తీవ్రంగా స్పందించారు. న్యాయవ్యవస్థ స్వతంత్రంగా దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పాలకవర్గం, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**వెల్దండ మే 11 (జనంసాక్షి) :**

వెల్దండ పోలీసులు ఎన్ఫోర్స్మెంట్ విధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ముందర హైదరాబాద్-శ్రీశైలం నేషనల్ హైవే పై వాహనాలు తనిఖీ చేయుచుండగా, కల్వకుర్తి మున్సిపాలిటీ కుర్మిద్ద గ్రామానికి చెందిన వరకాల భాస్కర్ వయసు 30 సంవత్సరాలు, అను వ్యక్తి మద్యం సేవించి వాహనము నడుపుతూ.. పోలీసులకు పట్టుబడ్డాడు. అతను డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికినాడు, అనంతరం అతనిని సోమవారం కల్వకుర్తి జె.ఎఫ్.సీఎం కోర్టు నందు ప్రవేశపెట్టగా జడ్జి నడిగొట్టు శ్రీనిధి అతనికి 2 రోజులు సాధారణ జైలు శిక్ష విధించినారని వెల్దండ ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు.

## తారా కళాశాలలో విద్యా వారోత్సవాలు

**సంగారెడ్డి, మే 11(జనంసాక్షి):** సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి బి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా సోమవారం నుంచి 17వ తేదీ వరకు జరిగే విద్యా వారోత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు.ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల ,డాక్టర్ జగదీశ్వర్ ,కామర్స్ విభాగ అధిపతి జ్యోతి, సీనియర్ అద్యాపకులు డాక్టర్ రత్న ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, వివిధ శాఖల అధిపతులు, అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ**



**బెజ్జంకి,మే 11 (జనంసాక్షి):** మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మానకొండూరు శాసనసభ్యులు,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో రూ.60 లక్షల నిధులతో నూతనంగా మంజూరైన అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు.అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో రూ.25 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించడంతో పాటు,రూ.6 లక్షల నిధులతో హైస్కూల్‌లో నిర్మించిన వంటగదిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా,మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.గ్రామాల సమగ్ర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కడివెరుగు ప్రవీణ్,తహసిల్దార్ శ్రీకాంత్,ప్రిన్సిపల్ శ్వేత,ఏ ఈ సాయికిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,ఏఎంసీ వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ ముక్కిస రత్నాకర్ రెడ్డి,మండల నాయకులు లింగాల శ్రీనివాస్,బైర సంతోష్,గుర్రాల బాల్ నరసింహారెడ్డి,పూర్మ నారాయణరెడ్డి,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,సాదిక్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి**



**సంగారెడ్డి, టౌన్ మే 11(జనంసాక్షి):** ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి సోమవారం సూచించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి పరిధిలో రహదారులపై భద్రతా చర్యలను కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం తప్పనిసరి అని చెప్పారు. ముఖ్యంగా యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇది కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తున్నదని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్స్‌ను పట్టించుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా గుర్తించామని తెలిపారు. రాత్రి వేళల్లో వాహనాలు నడిపేటప్పుడు హెడ్‌లైట్లు సరిగ్గా ఉపయోగించడం, ఓవర్‌టేక్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరమన్నారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని, "సేఫ్టీ ఫస్ట్" అనే భావన ప్రతి ఒక్కరిలో పెంపొందాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు పోలీసులకు సహకరించి సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎస్సై మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## నేడు జకినాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఊర్కొండ: మే 11, (జనంసాక్షి);** మండల పరిధిలోని జకినాల పల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాల్లో రేపు (మంగళవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ ఏఈ సాయన్న గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.సబ్ స్టేషన్‌లో నిర్వహించాల్సిన అత్యవసర సాంకేతిక మరమ్మతులు విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల కారణంగా ఈ విద్యుత్ కోత విధిస్తున్నట్లు పేర్కొన్నారు.ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు.నిర్ణీత సమయం కంటే ముందే పనులు పూర్తయితే వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ తెలిపారు.కావున, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

## తేమ పేరిట జలగలలాగ రైతులను దోచుకుంటున్న మిల్లర్లు,అధికారులు

**వనపర్తి రూరల్, మే 11, (జనంసాక్షి):** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి వరి, మొక్కజొన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కొనుగోలు కేంద్రాలు తాళ్ళ చెరువు, చిన్నగుంటపల్లి, గోపాల్ పేట మరియు వనపర్తి మార్కెట్ యార్డును సందర్శించి రైతుల గోడు విని మార్కెట్ యార్డులో సోమవారం మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.... రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నెలల తరబడి వేచి చూస్తున్న రైతులను ముప్పుతిప్పలు పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని దుయ్యబట్టారు. ప్రతిగింజ కొంటాం అన్న మంత్రుల, అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితం అయ్యినాయని విమర్శించారు. రైతుబంధు ఇవ్వకున్న, కరెంటు కోతలు ఉన్నా, సాగునీరు ఇవ్వకున్నా అష్టకష్టాలు పడి పండించిన వరి మొక్కజొన్న ధాన్యములను కొనకుండా రైతులను హరిగోసలు పెడుతున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదని హెచ్చరించారు. శ్రీకర్ గౌడ్, సర్పంచు కె. స్వప్న భాస్కర్, బి.బాలరాజు, తిరుపతయ్య, ధర్మా నాయక్, తదితరులు పాల్గొన్నారు.